ప్రజాశక్తి

బుధవారం 17 జూలై 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా








శిబిరంలో రక్తదానం చేస్తున్న సిఐటియు నేతలు, కార్యకర్తలు

సిఐటియు శిబిరంలో 39 మంది రక్తదానం

వార్త మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న సిఐటియు నేతలు పి.అజయ్‌కుమార్, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, యు.వి.కృష్ణయ్య, కె.దుర్గారావు, ఇ.వి.నారాయణ, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత తదితరులు

జలజీవన్‌పై మరోసారి ప్రతిపాదనలు

- ఇంటింటికీ కుళాయి వివరాల సేకరణకు సన్నద్ధం
- గతంలో 1635 పనులకు రూ.702 కోట్లతో అంచనాలు
- పూర్తయిన 317 పనుల విలువ రూ.66 కోట్లు



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు మళ్లీ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. దీనిలో భాగంగా గ్రామీణ పాంతాల్లో నీటి వనరులు, కుళాయిల ఏర్పాటు చేయాల్సిన ఇళ్ల వివరాలను జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికార యంత్రాంగం మరోసారి సేకరిస్తోంది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు వ్యయం మరింత పెరగుతుందనే చర్చ జరుగుతోంది. మరోపక్క ఫిల్డర్ బెడ్ల నిర్వహణపై ఆ శాఖ దృష్టిసారించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) ద్వారా సమకూరే నిధులతో అత్యవసరంగా మార్చాల్సిన ఫిల్టర్ బెడ్లను గుర్తిస్తున్నారు.

జలజీవన్ మిషన్లో ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు 2019-20లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గల 3 లక్షల 63 వేల 144 ఇళ్లకుగాను కుళాయిల్లేని లక్షా 66 వేల 198 గృహాలకు నూతనంగా కనెక్షన్లు మంజూరు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. 1635 పనులు చేయడానికి రూ.702 కోట్లతో అంచనాలు వేశారు. అయితే గత ఐదేళ్లకాలంలో రూ.112 కోట్ల విలువైన 424 పనులకు మాత్రమే టెండర్లు పిలిచారు. వీటిలో రూ.66 కోట్ల విలువైన 316 పనులు పూర్తి చేశారు. 108 పనులు సాగుతున్నాయి. నూతనంగా కేవలం 4 వేల కుళాయి కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన 50 శాతం నిధులను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడంతోనే పనుల్లో ఆలస్యం జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ ప్రాజెక్టుకు నూతనంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఐదేళ్లకాలంలో నూతనంగా నిర్మితమైన గృహాల్లో కుళాయి కనెక్షన్ల ఏర్పాటుకయ్యే వ్యయం, ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణలోకి తీసుకోవడంతోపాటు ఆ ఐదేళ్లలో పెరిగిన మెటీరియల్ ధరలను పరిగణలోకి తీసుకుని నూతనంగా ప్రాజెక్టు వ్యయాన్ని అంచనాలు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు.

సిఎస్ఆర్ నిధులతో 88 ఫిల్టర్ బెడ్లు

గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువుల్లో నీటిని శుద్ధి చేయడంలో ఫిల్టర్ బెడ్లు చాలా కీలకం. కృష్ణాజిల్లాలో 401 స్లో శ్యాండ్ ఫిల్టర్స్ (ఎస్ఎస్ఎఫ్) ఉన్నాయి. వీటిలో 200 ఎస్ఎస్ఎఫ్‌లకు మరమ్మతుల చేయాల్సి ఉంది. మరో 88 ఫిల్లర్ బెడ్లను అత్యవసరంగా మార్చాల్సి ఉంది. వీటిని త్వరగా మార్చడానికి సిఎస్ఆర్ నిధులు సమకూర్చనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కౌలు రైతులకు త్వరగా సిసిఆర్‌సి కార్డులు పంపిణీ

అధికారులకు కలెక్టర్ సృజన ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - విజయవాడ : కౌలు రైతులకు క్రాఫ్ కల్టివెటర్ రైట్స్ కార్డ్ (సీసీఆర్సీ)ల పంపిణీ, పీఎం కిసాన్ యోజన వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల ప్రగతిపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధిచేకూరాలంటే కౌలు గుర్తింపు కార్డులు తప్పనిసరన్నారు. పంట నమోదు చేసుకొనే అవకాశం గుర్తింపు కార్డు వల్ల ఉంటుందని, దీని ఆధారంగానే ప్రభుత్వం పంటల బీమా ఇన్పుట్ సబ్సిడీ వంటి పథకాలను రైతులకు అందించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందన్నారు. సీసీఆర్సీ కార్డు ద్వారా కౌలు రైతులు పంటల బీమా పథకంలో నమోదు చేసుకొనే వీలుందన్నారు. వీటిని దష్టిలో పెట్టుకొని సీసీఆర్సీ కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 16 మండలాల్లోని 311 గ్రామాలలో 55,560 కార్డులు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 12,380లకు పైగా పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ నూరు శాతం కార్డుల పంపిణీ పూర్తికావాలన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పీఎం కిసాన్) పథకంలో అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కూడా త్వరగా పూర్తికావాలన్నారు. ఇప్పటివరకు 8,497 దరఖాస్తులకుగాను 6 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయగా, ఇంకా 2,494 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. జగ్గయ్యపేట, వీరులపాడు మండలాల్లో 84 శాతం వెరిఫికేషన్ పూర్తికాగా, మిగిలిన జిల్లాల్లో తక్కువ శాతం పరిశీలన పూర్తికావడంపై వ్యవసాయ శాఖ అధికారులను వివరణ కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా పెట్టుబడి సాయం అందిస్తుందని, పథకం లబ్ధిని త్వరగా చేకూర్చాలన్నారు. జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా 43,563 హెక్టర్లలో కూరగాయలు, పండ్లు, స్పైసెస్, పూలతోటల సాగు జరుగుతోందని, వీటిలో మామిడి సాగు ప్రధానంగా జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం, తిరువూరు, ఎ-కొండూరు, విస్సన్నపేట, విజయవాడ రూరల్ మండలాల్లో జరుగుతుందని, ఆయిల్ పామ్ పంట సాగుకు అవసరమైన సీడింగ్ నర్సరీ రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామంలో ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్.నాగమణెమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజి కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.విద్యాసాగర్, సెరీకల్చర్ ఆఫీసర్ ఎన్.సత్యనారాయణ, అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, మత్స్య శాఖ అధికారి పెద్దిరాజు, డీసీవో పి.త్రినాథ్, ఏపీసీఎన్ఎఫ్ పీడీ డిఎంఎఫ్ విజయ కుమారి పాల్గొన్నారు.

ఉద్యోగులకు బకాయిలపై శ్వేతపత్రం

- ఎపిఎన్‌జిఒ నేత శివారెడ్డి డిమాండ్
- జిపిఎస్‌పై ఉత్తర్వుల నిలుపుదల హర్షణీయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ప్రభుత్వం ఉద్యోగుల అభీష్టానికి వ్యతిరేకంగా సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిరంకుశంగా అమలు చేయాలని ప్రయత్నించిన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జిపిఎస్) గెజెట్ ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమని ఎపి ఎన్‌జిఒ నాయకులు కెవి.శివారెడ్డి పేర్కొన్నారు. గతప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలు, చెల్లించాల్సిన బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. గాంధీ నగర్‌లోని ఎన్జీవో హోంలో మంగళవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.పురుషోత్తమ నాయుడు, జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తో కలిసి శివారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. నూతన ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పాత బకాయిల విషయంలో కూడా సానుకూలంగా స్పందిస్తుందని నమ్ముతున్నామన్నారు. గత ప్రభుత్వం 1500 మందికి పైగా ఉద్యోగులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ అత్యవసరమైన వైద్య సేవల విషయంలో ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులకు అందించే వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ.25 వేల కోట్లకుపైగా డిఎ, పిఆర్‌సి బకాయిలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలు ఉన్నాయని, వీటిపై నూతన ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. హెల్త్ కార్డులకు తాము కట్టిన డబ్బులు ఆస్పత్రికి చెల్లించలేదని, అలాగే సిపిఎస్ ఉద్యోగుల జీతం నుండి రికవరీ చేసిన సొమ్ములు ప్రాన్ అకౌంట్‌కు ఎంత కట్టారో ఎంత కట్టలేదో లెక్క తేలాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ రాష్ట్ర నాయకులు రంగారావు, కష్ణారెడ్డి, రంజిత్ నాయుడు, క్యాపిటల్ సిటీ కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, 4వ తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, పశుసంవర్థక శాఖ ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు రామకష్ణ, పశ్చిమ కష్ణా కార్యవర్గసభ్యులు డిఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్, బి.సతీష్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో ఎపి ఎన్‌జిఒ నాయకులు కెవి.శివారెడ్డి, సిహెచ్.పురుషోత్తమ నాయుడు, ఎ.విద్యాసాగర్

సిఐటియు శిబిరంలో 39 మంది రక్తదానం

ప్రజాశక్తి - విజయవాడ : వివిధ కార్మిక సంఘాల సీనియర్ నాయకులు టి.సుబ్బారెడ్డి (ముఠా), ఎం.డేవిడ్ (మున్సిపల్), ఎస్.ఎం.సుభానీ (రైల్వే) జ్ఞాపకార్థం సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మంగళవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్ ప్రారంభించారు. సిఐటియు నాయకులు, అనుబంధ కార్మిక సంఘాలకు చెందిన 39 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం వారందరికీ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రభుత్వాస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎం.శ్రీనివాస్, నాయకులు ఎం.సోమేశ్వరరావు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వి.కష్ణయ్య, విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్, వెస్ట్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.వెంకట్రావు, ఇ.వి.నారాయణ, ఈస్ట్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.కోటిబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.హనుమంతరావు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎల్.రాజు, విజయరావు, హాకర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.మురళి, జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ కో ఆర్డినేటర్ జోసెఫిన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పక్షాన ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించాలి

మంత్రి కందుల దుర్గేష్‌కు నవ్యాంధ్ర రచయితల సంఘం వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వపక్షాన ప్రపంచ తెలుగు మహాసభలు, ప్రతిఏటా అమరావతి సాంస్కృతిక మహోత్సవాలు జరపాలని కోరుతూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌కు నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సెక్రటేరియట్లోని ఆయన ఛాంబర్లో మంత్రిని సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కవులు, రచయితలు, కళాకారుల సమస్యల గురించి, వారి జీవితాల్లో కోల్పోయిన నాలుగు ఉగాదుల గురించి మంత్రితో చర్చించారు. ప్రతి ఏటా ప్రభుత్వం అమరావతి మహోత్సవాల పేరిట సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలకు సంబంధించిన కార్యక్రమాలు చేయాలని, ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించాలని, అధికార భాషా సంఘాలు, వివిధ అకాడమీల ఏర్పాటులో రాజకీయ వ్యక్తులకు కాకుండా భాషా, సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాలలో నిష్ణాతులైన వారిని, ప్రతిభావంతులైన వారిని అకాడమీల చైర్మన్లుగా, డైరెక్టర్లుగా, మెంబర్లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉగాది పురస్కారం, హంస పురస్కారం పేర భాషావేత్తలకు, కవులకు, రచయితలకు, విమర్శకులకు, జానపద, నాటక, నత్య, సినీ, సంగీత, కళాకారులను నగదుతో సత్కరించాలని, అర్హులైన కవులు, రచయితలు, భాషావేత్తలు, సాహిత్యకారులు, వివిధ రంగాల కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అధికార భాషా సంఘం ద్వారా ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తప్పనిసరిగా మాతభాష విద్యాబోధనను అమలు చేసేలా జీవోను తీసుకురావాలని, అన్ని జిల్లాల్లోనూ సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రదర్శించుకోవడానికి కళావేదికలను నిర్మించాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, రాష్ట్ర కో ఆర్డినేటర్ కుర్రా సురేష్ బాబు పాల్గొన్నారు.



మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందిస్తున్న నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు కె.కలిమిశ్రీ, కె.సురేష్‌బాబు

ఎన్నికల విధులకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

జెసికి యుటిఎఫ్ నేతల వినతి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బంది అందరికీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌కు యుటిఎఫ్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య మాట్లాడుతూ మే 13న విజయవంతంగా సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఎపిఒలు, ఇతర పోలింగ్ అధికారులు (ఒపిఒ), ఇతర సిబ్బందికి వారు డ్యూటీ చేసిన 3 రోజుల కాలానికి సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 13,14 తేదీల్లో శిక్షణకు హాజరైన రోజు, మే 4, 6 తేదీల్లో హాజరైన శిక్షణ సంబంధించిన రోజులకు, కౌంటింగ్ డ్యూటీకి



జెసి సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నేతలు కె.శ్రీనివాసరావు, సుందరయ్య, మనోహర్‌కుమార్, కృష్ణయ్య

సంబంధించి, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ సెంటర్లో నిర్వహించిన విధులకు వారికి సర్టిఫికెట్లు ఆర్ఒల ద్వారా ఆన్‌లైన్లో ఇవ్వాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే ఇచ్చారని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించి రెండు నెలలవుతున్నా డ్యూటీ సర్టిఫికెట్లు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం పట్ల ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్, జిల్లా సహాధ్యక్షుడు కృష్ణయ్య పాల్గొన్నారు.

హెల్మెట్ ఆవశ్యకతపై హైకోర్టు న్యాయవాదులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యాన మంగళవారం నేలపాడులోని హైకోర్టు ప్రాంగణంలోని కోర్టు బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులకు 'మోటార్ వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత' గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బబిత ఇటీవల రాష్ట్ర హైకోర్టు విడుదల చేసిన తీర్పులోని ఆదేశాలను, హెల్మెట్ ధరించాల్సిన ప్రాముఖ్యత గురించి వివరించారు. హైకోర్టు న్యాయ సేవల కమిటీ కార్యదర్శి జి.మాలతి మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన సుమారు మూడు వేలమంది గత సంవత్సరంలో ప్రాణాలు కోల్పోయారని, ఇది ప్రమాదాల తీవ్రత తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ పరిపాలనాధికారి డాక్టర్



హెచ్.అమర రంగేశ్వర రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించక పోవటం వలన జరిగే అనర్థాలను వివరించారు. ప్రమాదాల్లో కుటుంబంలోని ముఖ్యమైన వ్యక్తులను కోల్పోవటం లేదా వైకల్యానికి గురికావడం వంటివి జరుగుతాయన్నారు. హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ పెరుగుతున్న మోటార్ వాహన ప్రమాదాలు, హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎంఇజిపి పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : పిఎంఇజిపి పథకం లబ్ధిదారుల ఎంపికకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారను. ఈ పథకం ద్వారా గరిష్ఠంగా తయారీ యూనిట్ల రూ.50 లక్షల వరకు, సర్వీసు యూనిట్లకు కూ.20 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణం పొందే అవకాశం ఉంది. 18 ఏళ్ల నిండిన వారు ఈ పథకానికి అర్హులు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం నుండి 35 శాతం వరకు, పట్టణ ప్రాంతాల్లో 15 శాతం నుండి 25 శాతం వరకు సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకానికి పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు **WWW.KVIC.GOV.IN** అను వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. వివరాల కోసం విజయవాడ ఆటోనగర్లోని జిల్లా పరిశ్రమల కేంద్రం వారిని నేరుగాగానీ, సంబంధిత అధికారులు ఆర్.రవికుమార్ (8985063960), పి.రాజేష్ కుమార్ (8499882892), కె.వేణు 7382560676 లను ఫోన్లలోగానీ సంప్రదించవచ్చు.

సెబ్, ఎక్సైజ్ విభాగాలను విలీనం చేయండి

ఎపి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని, అమ్మకాలను నియంత్రించాలంటే విడివిడిగా ఉన్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్), ఎక్సైజ్ శాఖలను విలీనం చేయాలని ఎపి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం సెబ్ విభాగాన్ని ఎక్సైజ్ శాఖలోని సిబ్బందితో ఏర్పాటు చేసిందన్నారు. ఈ విభాగం ప్రభుత్వంలోని కొందరు పెద్దల అదుపాజ్ఞల్లో పని చేసిందన్నారు. మద్యం, ఇసుక విధానాల్లో మార్పులు, చేర్పులు చేసి క్రమంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను క్రియారహితం చేసినట్లు పలు ఆరోపణలు వచ్చాయని గుర్తుచేశారు. కొన్ని చట్టాలపై సెబ్‌కి రిజిస్ట్రేషన్ అధికారాలు కట్టబెట్టకుండా, క్రమంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించివేశారని విమర్శించారు. జేఏసీ చైర్మన్ బాబ్జిరావు మాట్లాడుతూ ఎక్సైజ్, సెబ్ విభాగాలను విలీనం చేయాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్‌లకు వివరించామన్నారు. ఎక్సైజ్ విభాగం హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ సహాధ్యక్షులు మార్పు కోటయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు

మాతాశిశు మరణాల నివారణపై దృష్టి :కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్లో మాతా శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన ఆరు మాతా శిశు మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై నిత్యం పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత (అనీమియా) అనేక సమస్యలకు దారితీస్తుందని, మాతా శిశు మరణాలకు ఇది కూడా ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. వారిలో పోషకాహార లోపం తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, అందుకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి, డిసిహెచ్ఎస్ పి శ్రావణ్ కుమార్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ టిడ్కో ఇళ్లు అప్పగిస్తాం : రాము

ప్రజాశక్తి-గుడివాడ

తనకు కేటాయించిన టిడ్కో ఇంటిని అప్పగించాలంటూ 28వ వార్డుకు చెందిన బొడ్డు అలీసమ్మ ఎమ్మెల్యే రాముకు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్కు నగదు చెల్లించిన గత ప్రభుత్వం తనకు ఇంటిని అప్పగించ లేదని, గత వైకాపా ప్రభుత్వం చేసిన అవినీతిని అరికట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కో ఇంటిని అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిజమైన లబ్ధిదారుల నివేదికను సిద్ధం చేస్తున్నామన్నారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు.

ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాలు అందించే ఉత్తమ ప్రదానోపాధ్యాయ, ఉపాధ్యాయ అవార్డుల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాదికారి తాహెర సుల్తానా తెలిపారు. జిల్లాలోని అందరు ఉప విద్యా శాఖాధికారులకు, మండల విద్యా శాఖాధికారులకు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు సంబంధించి విదివిదానములు పంపుట జరిగినది. కావున ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు మీ పరిధి లోని ఉపాధ్యాయులకు సంబందించిన దరఖాస్తులను ప్రకారం పరిశీలించి తగు సిఫారసులతో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము దరకాస్తులను online website http://nationalaward-stoteacher.education.gov.inలో తగు సిఫారసులతో దరఖాస్తు చేయాలని కోరారు. సంబంధిత తనిఖీ అధికారుల సిఫారసు లేని దరఖాస్తులు స్వీకరించ బడవనని,అలాగే మెయిల్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాన్యువల్గా ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. ఆసక్తి, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు వారి దరఖాస్తులను సంబందిత తనిఖీ అధికారుల ద్వారా వెబ్సైట్లో ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

రద్దు చేసిన ఆర్టిసి సర్వీసులను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు డిపో పరిధిలో పూర్తిస్థాయి రూట్లలో సర్వే జరిపి రద్దు చేసిన సర్వీసులన్నింటిని తిరిగి ప్రారంభించాలని కోరుతూ ఎన్ఎంయుఎ ఆధ్వర్యంలో కార్మికులు ఎర్ర రిబ్బన్లు ధరించి ఉయ్యూరు ఆర్టీసీ డిపో గ్యారేజి గేటు ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. డిపో ఏఎం (టి) కార్మికుల పట్ల అవలంభిస్తున్న పక్ష పాత వైఖరి విడనాడాలని పలుమార్లు డిపో అధికారికి వినతిపత్రం అందజే సినా ఫలితం లేదని అసోసియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. తొమ్మిది సంవత్సరాలుగా ఏడీసీ షఫిలింగ్ చేయడంలేదని, అక్రమ ఓడీలు రద్దుపరచి సీనియారిటీ ప్రాతిప దికన ఓడీలు కేటాయించాలని, పూర్తిస్థాయిలో రూట్ సర్వే జరిపి రద్దు చేసిన సర్వీలన్నీ తిరిగి ప్రారంభించాలని నాయకులు డిమాండ్ చేశారు. సర్వీసులు రద్దు చేసి కార్మికులకు బలవంతంగా సెలవులు ఇవ్వడం మానుకోవాలని, చార్టులో బ్లాంకులు పూరిం చాలని, 281 చార్టు బుకింగ్ సీనియారిటీ ప్రకారం బుక్ చేయాలన్నారు.



ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శిని నిబంధనలకు విరుద్ధంగా దీర్ఘకాలంగా కార్గో సర్వీ సు పాయింట్లో ఉంచుతూ అక్రమ ఓడీలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని ఆరోపించారు. గ్యారేజిలో అవసరమైన స్పేర్ పార్టులు, టూల్స్ సప్లయి చేసి తద్వారా వెహి కల్ కండిషన్ మెరుగు పరచాలని, మహిళా ఉద్యోగుల స్టాఫ్ రూముల్లో కనీస సదు పాయాలు కల్పించాలని నాయకులు కోరారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి: అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఇటీవల చల్లపల్లి నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీలో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా ఒక పూరిల్లు పూర్తిగా, ఒక ఇల్లు పాక్షికంగా కాలిపోయాయి. బాధిత కుటుంబాలకు శాసనసభ్యుల చొరవత ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళవారం బుద్ధప్రసాద్ అగ్నిప్రమాద బాధితులకు అందచేశారు. ఇల్లు పూర్తిగా కాలిపోయిన గరికపాటి యశోదకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.50 వేలు, పాక్షికంగా ఇల్లు కాలిన కుంభా వెంకయ్యకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. గరికపాటి యశోదకు పక్కా గహం నిర్మాణానికి రూ.లక్షా 80 వేలు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక సహాయం రూ.63 వేలు, లబ్ధిదారు వాటా రూ.27 వేలతో పక్కా గహం మంజూరు చేసినట్లు తెలిపారు. కుంభా వెంకయ్యకు రెండవ విడతలో పక్కా గహం మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఇంచార్జి ఎంపీడీఓ బూరేపల్లి అశోక్, పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, శానిటరీ ఇన్స్ పేక్టర్ కే.సుధాకర్, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, నాయకులు అడపా రవి, నందగోపాల్ పాల్గొన్నారు.



విజయకుమార్ సహకారం అభినందనీయం



ప్రజాశక్తి-పెదపారుపూడి: యలమర్రు గ్రంధాలయ అభివద్ధికి ఎన్నారై, పూర్వ విద్యార్థి ఎవర్జెంట్ సాఫ్ట్వేర్ కంపెనీ సీఈవో సజ్జ విజయ్ కుమార్ సహకారం అందించడం అభినందనీయమని టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరపనేని వెంకట సత్యనారాయణ అన్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరపనేని వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నారై విజయ్ కుమార్ చదువుకునే రోజుల్లో గ్రామంలోని గ్రంథాలయాన్ని ఎంతో సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. గ్రామంపై ఉన్న ప్రేమ అభిమానంతో గ్రంథాలయంలో ఆధునికీకరణ చేయడానికి సహాయ సహకారాలను అందించడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా మారుస్తానని ఎన్నారై విజయ్కుమార్ తెలియజేయడం జరిగిందన్నారు. సీఈవో విజయకుమార్ మాట్లాడుతూ 1933లో గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారని ఆ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువు కోవడం ద్వారా తాను ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గంజాయి విక్రయిస్తున్న ఒక బాలుడిని, ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుండి గంజాయిని తీసుకొచ్చి గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ తిరుగు ప్రయాణంలో మోటార్ సైకిల్ దొంగతనం చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వేమవరం కొండలమ్మ గుడి సమీపంలో రెండు మోటార్ సైకిళ్లు, గుట్లవల్లేరు శివారులో ఒక మోటార్ సైకిల్ను దొంగిలించి వాటిపై ఐదుగురు పెంజేంద్ర వైపు నుండి మంగళవారం వస్తుండగా ఎస్సై జి సత్యనారాయణ, సిబ్బంది సమక్షంలో వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు పారిపోగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 500 గ్రాములు గంజాయి, మూడు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని తెలిపారు. గుడ్లవల్లేరు లో ఇంజనీరింగ్, బి ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యాసంస్థలు ఉండటంతో రాష్ట్ర నలుమూలన నుండి విద్యను అభ్యసించేందుకు యువకులు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కొంతమంది యువకులు ఈ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గతంలో పోలీసులు రెండుసార్లు గంజాయిని స్వాధీనం చేసుకున్న దాఖలాలు ఉన్నాయి. అయినా కానీ గంజాయి విక్రయాలు నివారించే చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.



రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి


ప్రజాశక్తి-పెడన: పెడన పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మంగళవారం సాయంత్రం మతి చెందాడు. మతి చెందిన వ్యక్తి నల్ల ఫ్యాంట్ ధరించి వైట్ షర్ట్ సార్ల రంగు కలిగి ఉన్నాడు. అతనితోపాటు నలుపు రంగు బ్యాగు కూడా ఉంది. అతను రైలు ఎక్కుతుండగా పడ్డాడా, లేదా వేరే కారణాల వలన కావాలని ఆత్మ హత్య చేసుకున్నాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుడివాడ రైల్వే పోలీసులు సమాచారం అందుకొని దర్యాప్తు ఇంకా మతుని యొక్క వివరాలు తెలియాల్సి ఎవరికైనా పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరైనా గుర్తుపట్టి ఉన్నట్లయితే రైల్వే స్టేషన్ వారిని సంప్రదించాలని కోరారు.

తాగునీటి ఇబ్బందులపై ప్రణాళికలు : మండలి

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి గ్రామ భవిష్యత్ తాగునీటి అవసరాలకు అనుగుణంగా అభివద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం చల్లపల్లి నారాయణరావు నగరులో జల జీవన్ మిషన్ నిధులతో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆయన పరిశీలించారు. కాలనీలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వినియోగంలోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన స్థాయిలో నీటి వనరులు సమకుర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బీ.సుమతి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఇంచార్జి ఎంపీడీఓ బూరేపల్లి అశోక్, ఆర్ఐ కష్ణమోహన్, పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, శానిటరీ ఇన్స్ పేక్టర్ కే.సుధాకర్, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, నాయకులు అడపా రవి, నందగోపాల్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం: కృష్ణాజిల్లా బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో వేంచేసియున్న గంగాపార్వతి సామెత సోమేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణం నిమిత్తం రేమల్లె గ్రామానికి చెందిన తుమ్మల చంద్రశేఖరరావు విజయలక్ష్మి దంపతులు స్వామివారి ఆలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి రూ.51,116 విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ, ఉపసర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ నక్క శ్రీమన్నారాయణ, కొట్టే రాజా పాల్గొన్నారు.



పథకాల అమలులో మరోసారి దగా : ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు ప్రజలను మరోసారి దగా చేస్తున్నారని, తల్లికి వందనం లక్ష్యాన్ని తుంగలో తొక్కుతున్నారని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ ఆసిఫ్ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా, ప్రతి ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు ఆర్భాటంగా, అట్టహాసంగా ప్రచారం చేసిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చాక, పథకం అమలులో మరోసారి దగా చేస్తోందన్నారు. తల్లికి వందనం అమలుపై ఇటీవల జీఓ:29 జారీ చేసిన ప్రభుత్వం, అందులో ప్రతి పిల్లాడికి అని కాకుండా, ప్రతి తల్లికి రూ.15 వేలు ఇస్తామంటూ ప్రకటించిందన్నారు. దీనిపై ప్రశ్నిస్తే ఎవరూ స్పందించటం లేదన్నారు. చీటికీ మాటికీ ట్వీట్లతో విరుచుకుపడే నారా లోకేష్ కానీ, ఎన్నికల ముందు ప్రచారంలో పథకం గురించి గొప్పగా చెప్పిన జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కానీ ఒక్కమాట మాట కూడా మాట్లాడడం లేదని ఆరోపించారు. గడిచిన



నాలుగేళ్లలో అమ్మఒడి పథకంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన వ్యయం అక్షరాలా రూ.26,067.30 కోట్లు. అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి, 43 లక్షల మంది తల్లుల ఖాతాల్లో మరో రూ.6400 కోట్లు జమ చేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. కానీ నేడు టీడీపీ కూటమి మాయ హామీలతో అధికారాన్ని చేపట్టి దానిని నీరుగారుస్తుందన్నారు. జగన్‌పై అక్రమ కేసులు బనాయించి అత్యంత పాశవిక చర్యలు తెగబడుతున్నారని పేర్కొన్నారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పు పట్టినా, అప్పటి ఎంపీ రఘురామ ఫిర్యాదులో వాస్తవం లేదని తేల్చి చెప్పినా, ఆ కేసు అప్పుడే కొట్టివేసినా మూడేళ్ల తర్వాత కేసు నమోదు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఏదిఏమైనా ప్రజలు గమనిస్తున్నారని, రానున్న కాలంలో టీడీపీ కూటమికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



దుర్గగుడి అభివృద్ధి పనులపై చర్చ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం దుర్గ గుడిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పశ్చిమ ఎంఎల్‌ఎ సుజనా చౌదరి ఆలయ ఇఓ కెఎస్ రామారావును అడిగి తెలుసుకున్నారు. మంగళవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు సుజనా చౌదరి విచ్చేయగా ఆలయ ఇఒ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. మహమండపం నాల్గో అంతస్తు చేరుకొని ఈవో కార్యాలయంలో ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాస్టర్ ప్లాన్‌లో అంశాలను వివరించగా శాసనసభ్యుల వారు పలు విషయములు అడిగి తెలుసుకున్నారు. దుర్గగుడిని పూర్తిస్థాయిలో అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందని, త్వరలో మరొక సమావేశంలో ఆర్థిక పరిస్థితి, ఇతర విషయాలపై చర్చించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

19 నుండి శాకంబరీ దేవి ఉత్సవాలు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయంలో ఈనెల 19వ తేదీ నుండి 21 వరకూ శాకంబరీ దేవి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ ఎంపి

వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి తెలంగాణా రాష్ట్రం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందనరావు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం విచ్చేశారు. వీరికి వేదపండితులు, అర్చకులు ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని వివిధ స్కూల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఎర్రమాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఈనెల 23, 24 తేదీల్లో, ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25, 26 వరకు, వావిలాల ఎంపిపి స్కూల్, అక్కపాలెం ఎంపిపి స్కూల్‌లో 27న నిర్వహించనున్నట్లు అయన వెల్లడించారు. ఈ ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డు, పాత ఆధార్ కార్డులో తప్పులు, సవరణలు, ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ అండ్ మెయిల్ ఐడి లింక్ చేయబడ్తాయని చెప్పారు. డాక్యుమెంట్స్ అప్డేట్ వంటి సదుపాయాలు ఉండటంతో ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ విజ్ఞప్తి చేశారు.

డివిజనల్ పిఆర్‌ఒ కార్యాలయం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కేంద్రంగా సమాచార, పౌర సంబంధాల డివిజనల్ (పిఆర్‌ఒ) కార్యాలయం తక్షణమే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా నందిగామ ఆర్‌డిఒ పి.రవీంద్రరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జర్నలిస్టులు అందజేశారు. ఆర్‌డిఒ రవీంద్రరావు స్పందిస్తూ తక్షణమే పిఆర్‌ఒ కార్యాలయం ఏర్పాటు విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం జర్నలిస్టులు సంఘ నాయకులు మాట్లాడుతూ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని రవీంద్రరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఉచితంగా 200 గజాల స్థలాన్ని కేటాయించాలని, జర్నలిస్టులకు రూ.10లక్షలు ప్రమాదబీమా వర్తింప చేయాలని, జర్నలిస్టు పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, పలు డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో ది న్యూ ఇండియన్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్, జర్నలిస్ట్ సంఘాల రాష్ట్ర నాయకులు అకుల వెంకటనారాయణ,పఠాన్ సైదాఖాన్, పంగులూరి వెంకట్రావు, ఖుద్దస్, మీరా , తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

కెనాల్ రోడ్లో పార్కింగ్ దందాను అరికట్టాలి : వైసిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కెనాల్ రోడ్డు వద్ద విఎంసి పార్కింగ్ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి అక్రమ వసూళ్లు చేస్తున్న అమ్మవారి ఆలయ కాంట్రాక్టర్ అక్రమ పార్కింగ్ దందాను అరికట్టాలని విఎంసి అధికారులను వైసిపి నాయకులు పోతిన మహేష్ కోరారు. మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పశ్చిమ టిడిపి, బిజెపి నాయకుల సహకారంతో విఎంసి పార్కింగ్ స్థలానికి అమ్మవారి ఆలయ పార్కింగ్ టోకెన్లు జారీ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా విఎంసి అధికారుల మౌనం ఎందుకు? అంటూ ప్రశ్నించారు. విజయవాడ నగరపాలకసంస్థ ఎస్టేట్ ఆఫీసర్ కాంట్రాక్ట్/టెండర్ సమయం పూర్తయి నెల రోజులు గడుస్తున్నా ఎందుకు మరల టెండర్ పిలవకుండా అక్రమ వసూళ్లకు ఎవరి ప్రోద్బలంతో ఎందుకోసం సహకరిస్తున్నారని విమర్శించారు. ఈ కాంట్రాక్టు విషయమై కోర్టులో కేసు కూడా నడుస్తుందని, అధిక ధరకు టెండర్ కోట్‌చేసిన వారికి కూడా ఎందుకు అవకాశం కల్పించడం లేదో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. విఎంసి కమిషనర్ తక్షణమే స్పందించి అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకోవాలని మహేష్ కోరారు.



మునేరు డ్యాం పనుల పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : పోలంపల్లిలో మున్నేరు డ్యాం వద్ద జరుగుతున్న పనులను ఎంఎల్‌ఎ తాతయ్య పరిశీలించారు. ఇటీవలే పోలంపల్లి మున్నేరు డ్యామ్‌ను జిల్లా కలెక్టర్ సృజన, ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఈ మేరకు రైతులకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని ఈ నెల 18 న నీటిని వదిలి రైతులకు అందించాలని డిపార్ట్మెంట్‌కు ఆదేశాలిచ్చారు. దీంతో డ్యామ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. బి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తాళ్లూరు ఎంపీటీసీ బోల్లా వెంకటేశ్వరావు,, ఆవుల రామారావు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లెలతో అలంకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమపంలోని వివిస్‌పి క్వార్టర్స్ సమీపంలో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారికి సోమవారం రాత్రి మల్లెలతో ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించారు. విఎస్‌పి విశ్రాంత ఉద్యోగ ప్రముఖులు పిఆర్‌కె.రాజు దంపతుల సహాయంతో అమ్మవారికి మల్లెలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు టిఎల్‌ఎన్ ఆచార్యులు, సంపత్ జానకిరామ్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విఎస్, పి,జె, ఎల్, ఎం ఇన్‌చార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ప్రముఖులు ఎస్‌కెబిఎస్.వర్మ, జెవిఎస్‌డి.ప్రసాద్, ఎం.సన్యాసిరావు, తదితర ఉద్యోగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల్లో అవకతవకలపై చర్చ

ప్రజాశక్తి - కంచికచర్ల : పలు గ్రామాల్లో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని గనిఆత్కూరు ఎంపీటీసీ వెంపరాల వెంకటేశ్వరావు ఆరోపించారు. కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపీటీసీ వెంకటేశ్వరావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మండలంలోని గనిఆత్కూరు కొత్తపేట, మొగులూరు తదితర గ్రామాల్లో గతంలో జరిగిన పనుల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని, చేసిన పనులకే మరల మరల బిల్లులు చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీడిఓ ఏ. దీప్తి మాట్లాడుతూ పనుల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదని సంబంధిత శాఖల అధికారులను హెచ్చరించారు. ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ పాఠశాలలో శానిటేషన్‌కు అవసరమైన మెటీరియల్‌ను పంచాయతీల ద్వారా అందించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులకు పంచాయతీలు సహకరించాలని కోరారు. అమ్మఒడి తల్లికి వందనం వంటి పథకాలు ద్వారా లబ్ధి పొందుతున్న తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రైవేటు పాఠశాలలో చేర్చుతున్నారని, పాఠశాలలో హాజరు తగ్గే అవకాశం ఉన్నందున అధికారులు ఈ విషయాలపై దృష్టి సారించాలని కోరారు. గ్రామాల్లో మంచినీళ్ల సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచే విధంగా చర్యలు



సర్వసభ్యసమావేశంలో చర్చిస్తున్న దృశ్యం

తీసుకుంటున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఎఇ సాయి శ్రీ లక్ష్మీ తెలిపారు. పంచాయతీ రాజ్ రహదారుల నిర్వహణ కోసం నాలుగు కోట్ల నిధులతో ప్రతిపాదనలను పంపినట్లు పంచాయతీరాజ్ ఏఈ రవి కుమార్ తెలిపారు. కంచికచర్ల చెవిటికల్లు రోడ్డులో బత్తినపాడు వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.90 లక్షలు, మొగులూరు రహదారికి 2.4 కోట్లు, మున్నలూరు వెళ్లే రహదారికి రూ.70 లక్షలు ప్రపంచ బ్యాంకు నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు షేక్ మలక్ బషీర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని చిన్ని, నూతన ప్రభుత్వానికి మండల పరిషత్ సమావేశం ద్వారా అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, సర్పంచ్ వేల్పుల సునీత వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నగర పోలీస్ కమిషనర్‌ను కలిసిన బుద్ధా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఎస్.వి. రాజశేఖర్ బాబును టిడిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి సిపికి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బస్టాండ్ ఔట్ గేట్ నుంచి సూర్యా రెస్టారెంట్ జాతీయ రహదారి వరకు అధ్వానంగా ఉన్న జిల్లా పరిషత్ రోడ్డును అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డు వద్ద నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో రోడ్లపై తారువేసిన పాపాన పోలేదని సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె.నాగుల మీరా అన్నారు. కనీసం మరమ్మతులకు పైసా విడుదల చేయలేదని, దీంతో రోడ్లు అధ్వానంగా మారాయని అన్నారు. అడుగు అడుగు గుంతలతో ప్రయాణికులకు వాహన చోదకులకు నరకంగా మారిందన్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు గుంతల్లో నిలవటం వల్ల ఇప్పటికే అనేకమంది గుంత ఏదో, రోడ్డు ఏదో తెలి యక కింద పడి గాయాలు పాల య్యారని సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అన్నారు. వర్షాభావ కారణంగా రోడ్లమీద నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి - తిరువూరు : కుష్టు వ్యాధి బారిన పడినవారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఈ వ్యాధిని నివారించవచ్చని తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రేష్మా బేగం అన్నారు. స్థానిక అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధి నిర్ధారణ పక్షోత్సవాల సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి అనుమానితులకు ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. స్పర్శ లేని రాగి రంగులో ఉండే మచ్చలు శరీరంపై ఉంటే కుష్టు వ్యాధి లక్షణమని గుర్తించాలని, చర్మం పొడిబారటం, మచ్చలపై వెంట్రుకలు రాలిపోవడం, చెమట పట్టకపోవడం, చెవులపై బుడుపులు వంటి లక్షణాలు కుష్టు వ్యాధికి సూచనలుగా భావించవచ్చన్నారు. ఈ వ్యాధి బారిన పడిన వారి చేతుల వేళ్ళు, కాళ్ల వేళ్ళు వంకర్లు తిరగడం గమనించవచ్చన్నారు. 6 నెలల నుంచి 12 నెలల పాటు కుష్టు వ్యాధి నివారణ కోర్సు వాడితే నయం చేయవచ్చని రేష్మా బేగం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె.రవి, హెల్త్ విజిటర్ ఆషాబీలు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు.



వర్షాలతో పంటలకు ఊపిరి



ప్రజాశక్తి-గన్నవరం: ముఖం చాటేసిన వరుణుడు కరుణించాడు. రెండు రోజులుగా భారీ వర్షం పడటంతో పంటలకుఊపిరి పోసినట్లైంది. మొన్నటి వరకు ఎండలు తీవ్రంగా కాయడంతో నీరు లేక రైతులు వరి నార్లు పోయడానికి ఆలోచించారు. వర్షాలు పడితేనే సాగు జరుగుతుందని చెప్పారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం కాలువలకు నీరు విడుదల చేశారు.మరో వైపు ప్రకతి కరుణించి వర్షాలు పడుతున్నాయి. దీంతో పొలాల్లో నీరు చేరుతుంది. నార్లు పోయడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. రైతులు విత్తనాలు చల్లడానికి సిద్ధమవుతున్నారు. పొలాలను సిద్ధం చేస్తున్నారు. గన్నవరం మండలంలో 17 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. అన్నీ అనుకూలిస్తే పంట చేతికి వస్తుంది. రెండేళ్లుగా వరి పైరు రైతుల ఇళ్లకు చేరుతుంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంతో ఆర్థిక ఇబ్బందుల నుండి కొంత వరకు బయటపడ్డారు. అయితే చివర్లో కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడ్డారు. ఈసారి పరిస్థితులు అను కూలంగా ఉంటాయనే ఆశతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వాన రైతుల్లో కొంత మేర ఉత్సా హం నింపింది. గన్నవరంలో 102 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మిగి లిన గ్రామాల్లో 50 మీల్లి మీటర్ల నుండి 60 మిల్లీ మీటర్లవరకు నమోదైంది. అత్యల్పంగా 15 మిల్లీ మీట ర్లు తెంపల్లి ఏరియాలోనమోదైంది. వానలు కురియడం వల్ల నారు పోయడానికి వీలుందని తెలిపారు. ఇప్ప టికే పోసిన నార్లు జీవం పోసుకుంటాయని చెప్పారు. మరో వైపు పొలాలను దమ్ము చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఆగస్టు మొదటి వారంలో నాట్లు

ఏలూరు కాలువ కింద నీరు రావడంతో ఆగస్టు మొదటి వారం నుండి నాట్లు పడతాయని రైతులు చెబుతు న్నారు. కాల్వ నీరు పంట పొలాలకు ఎక్కడం లేదని, ఇంజన్లతో పంట కాల్వలకు నీరు మళ్లించా ల్సి వస్తుం దని తెలిపారు. అందుకు ఎకరాకు రూ.వెయ్యి ఖర్చు అవుతుందని చెప్పారు. అదిలో ఖర్చులు పెరిగినా నా ట్లు పూర్తయితే అత ర్వాత ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. మెట్ట గ్రామాల్లో చెరువులకు నీరు చేరితేనే నాట్లు పడతాయి. చెరువులకు నీరు చేరే వర్షం ఇంకా వదలేదు. పోలవరం నీరు చెరువులకు మళ్లించడాని కి కొన్ని ఊళ్లలో ఇంజన్లు పెట్టారు. మరి కొన్ని గ్రామాల్లో ఇంజన్లు పెట్టలేదు.ఈపరిస్థితుల్లో వెదజల్లే పద్ధతి మేలని అధికారులు చెబుతున్నారు.

మెట్ట పంటలు వేయడానికి రంగం

వర్షాధారంతో పంటలు పండించుకునే రైతులకు ఈ వర్షాలు ఉప యుక్తంగా ఉంటాయని చెబుతున్నారు. పత్తి, కూరగాయలు సాగుకుమేలు అని తెలిపారు. పత్తి వేయడానికి గొల్లనపల్లి, బిబిగూడెం, గోపవరపుగూ డెం ఏరియాల్లో రైతులు సన్నాహాలు చేస్తున్నారు. పురుషోత్తపట్నం, వివన్ పురం, బిలిగూడెం, సూరంపల్లి ఏ రియాల్లో కూరగాయలు వేయడానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు. వచ్చేనెలలో కూరగాయలు మా టిలోకి వస్తాయని, ధరలు తగ్గుతాయని ఆశిస్తున్నారు.



వృద్ధులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ

మానవసేవయే మాధవసేవ శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాంతి వృద్ధుల అశ్రమం, కరుణా పీఠంలలోని వృద్ధుల అశ్రమాల్లో భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ మాట్లాడుతూ కుంభం మోహనరావు, రత్నమాణిక్యం మనువరాలు ఐరా పుట్టినరోజు సందర్భంగా శాంతి వద్ధాశ్రమం, కరుణాపీఠం వద్ధాశ్రమంలో వద్ధులకు భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, జాజుల తాతారావు, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, కుడకా పార్వతీశ్వరావు, కుంభం నాగమణి, కంతేటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఈనెల 18 నుండి 28 వరకు జరగనున్న జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండి రామకృష్ణ కోరారు. మంగళవారం మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రూ.500 సభ్యత్వ రుసుము చెల్లించి 5.లక్షలు జీవిత బీమా, రూ.50 వేలు ప్రమాద బీమా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు, సర్పంచ్ బొమ్మసాని నరేష్, పినిశెట్టి వేణు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం



ప్రజాశక్తి-గన్నవరం: ఆధునిక విద్యా వ్యవస్థలో క్రిటికల్ థింకింగ్, ప్రోబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌కు ప్రాధాన్యత స్థానిక సెయింట్ జాన్స మాధ్యమికోన్నత పాఠశాల గన్నవరం ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్, మౌంట్ పోర్టు హైదరాబాద్ ప్రొవిన్సియల్ సుపీరియర్ రెవ. బ్రదర్ షైన్ అలెక్స్ అన్నారు. వారు మాట్లాడుతూ...డిజిటల్ అక్షరాస్యతలో బలమైన పునాదులు నిర్మించాలని, ఆధునిక అవసరాల ఎఐ సంబంధిత సబ్జెక్టులను పాఠ్యాంశాలుగా జత చేయాలని తెలిపారు. అలాగే భవిష్యత్‌కు సరిగ్గా సిద్ధం అయ్యేందుకు ఏఐ వంటి వాటిని అందిపుచ్చుకునేలా ఒకటి కంటే ఎక్కువ విభాగాలు నేర్చుకునేలా ప్రోత్సాహం ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్ ను ఆధునిక హంగులతో రూపుదిద్ది విద్యార్థులకు అంకితం చేశామన్నారు. ఆధునిక తరానికి అత్యంత ఆవశ్యకత కల్గిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థులు క్రిటికల్ థింకింగ్, ప్రోబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, డిజిటల్ అక్షరాస్యతలో బలమైన పునాదులు నిర్మించాలని, ఆధునిక అవసరాల ఏఐ సంబంధిత సబ్జెక్టులను పాఠ్యాంశాలుగా జత చేసి అలాగే భవిష్యత్ లో ఈ రంగంలో మరింత నిష్ణాతులు అయ్యేందుకు ఏఐ వంటి వాటిని అందిపుచ్చుకోవాలని ఆశాభావాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవ. బ్రదర్. జిమ్మికురియోకోస్, రెవ. బ్రదర్. భల్లా జోసఫ్, రెవ. బ్రదర్. జయబాలన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో మెరుగైన ఫలితాలు



ప్రజాశక్తి-గన్నవరం: ఆయుర్వేద వైద్య విధానంతో రోగుల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, అందుకే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టరు బి.వెంకటేశ్వర్లు, డాక్టరు పి.మల్లిఖార్జునరావు తెలిపారు. గన్నవరం రోటరీ క్లబ్, గూడవల్లి ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి సంయుక్తంగా గన్నవరంలోని రోటరీ ఆడిటోరియంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేదంపై అపోహలు వీడి రుగ్మతలకు మంచి మందులు వాడి ఉత్తమ ఫలితాలు పొందొచ్చన్నారు. ఆయుర్వేద మందులకు జబ్బు అలస్యంగా తగ్గుతుందని, వేడి చేస్తుందని అనుకుంటారని, ఇందులో నలుసంత నిజమున్నా.. నీరు ఎక్కువగా తాగడం ద్వారా అలాంటి ఇబ్బందులను దూరం చేసుకోవచ్చన్నారు. యాభై ఏళ్లు పైబడిన వారు ఎదుర్కొనే అన్ని తరహా అబ్బులను నిరోధించగల మందులు ఆయుష్ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా పొందొచ్చని అన్నారు. రుగ్మతకు ఫలితం వచ్చిందని తక్షణం మందులు మానేయడం సరికాదని, అలా చేస్తే మళ్లీ వ్యాధి తిరగబెట్టే అవకాశం ఉంటుందని, ఈ మందులు ఎన్నినాళ్లు వాడినా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వారు వివరించారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, మోకీళ్ల నొప్పులు, థైరాయిడ్, మూత్ర విసర్జన సమస్యలు, గ్యాస్, అజీర్ణం, కాళ్ల తిమ్మిర్లు, వాపులు తదితర జబ్బులకు డాక్టర్లు వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునరావులు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సుమారు వంద మంది ఈ శివిరంలో వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు డాక్టర్లతోపాటు ఫార్మసిస్టు పి. కోటేశ్వరరావు, యోగా టీచర్లు వి, స్వాతి, సిహెచ్ చైతన్య, రోటరీ క్లబ్ గన్నవరం అధ్యక్షులు టిఎస్ఆర్ ప్రసాద్, కార్యదర్శి జి.వి. రవి బాబు, పూర్వపు అధ్యక్షుడు జాస్తి విజయ భూషణ్ కుమార్, రోటేరియన్లు జి. త్రివేది, జెబివి కుమార్, కాననన్నేని బాబూరావు, పివిఎస్. రామబ్రహ్మం, అలాగే చిగురుపాటి మార్గబందు, న్యాయవాది జాస్తి తాతారావు, నాదెండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



కోడూరు పిహెచ్‌సిలో ఎంఎల్ఎ బుద్ధప్రసాద్


ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలు, ఇంకా వినియోగంలోకి రాని పై అంతస్తు పరిశీలించారు. బాలింతలు, గర్భిణీలు, రోగులను పలుకరించి వారికి అందిస్తున్న చికిత్స ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెట్ డాక్టర్ శ్రీరంగం శ్రీనివాసరావు, డాక్టర్ మహేష్‌లతో సమావేశమై ఆసుపత్రి అవసరాలపై చర్చించారు. ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా ప్రమోట్ చేసేందుకు అణువుగా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న భవనాల సామర్థ్యమునకు తగిన సంఖ్యలో వైద్యులను, సిబ్బందిని నియమించేలా కషి చేసి ఆసుపత్రిని మరింత వద్ధిలోకి తెస్తామన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ ఆసుపత్రిలో పాముకాటు ఇంజక్షన్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు తమ పనుల సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పాముకాటుకు ఎవరైనా గురైతే వెంటనే ఆసుపత్రికి చేర్చి చికిత్స అందించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు అతిసార బారిన పడకుండా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఒకవేళ ఎవరైనా అతిసార లక్షణాలతో బాధపడుతూ ఉంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన చికిత్స అందుబాటులో ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **కోడూరు:** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీలో పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయో లేదో అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, బచ్చు వెంకటేష్, పిల్లి మల్లికార్జునరావు, గోగినేని సోమశేఖరరావు, ముద్దినేని చంద్రరావు, మేడా శివాజీ, బండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం అమలుపై జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి నందు నాన్ ఆఫిషియల్ సభ్యుల నియామక ఎంపిక కొరకు అర్హత కలిగిన ఎస్సి, ఎస్టి సభ్యుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు షాహిద్ బాబు షేక్ తెలిపారు. న్జిఓస్‌తో అనుబంధాన్ని కలిగి ఉన్న ఎస్సి, ఎస్టిలు కాకుండా ఇతర వర్గాలకు చెందిన సభ్యులను జిల్లా స్థాయిలో జరిగే జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి నందు సభ్యులుగా నియమించుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకొనవలసినదిగా తెలిపారు. పైన తెలియపరచిన ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం అమలుపై జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి నందు నాన్ ఆఫిసిఅల్ సభ్యులుగా చేరుటకు ఆసక్తి కలిగిన ఎస్సి, ఎస్టి అభ్యర్థులు మరియు ఎస్సి, ఎస్టి అభ్యర్థులు కాకుండా ఎన్‌జిఓస్ తో అనుబంధాన్ని కలిగి ఉన్న ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులు తమ యొక్క పూర్తి బయోడేటాతో దరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోపు డిప్యూటీ డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ, కృష్ణాజిల్లా, మచిలీపట్టణం వారి కార్యాలయంలోనందు సమర్పించాలని తెలిపారు.

టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల మృతి



ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలం పెదప్రోలు మాజీ సర్పంచ్ నాదెళ్ల రమాదేవి భర్త టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకటరామయ్య మంగళవారం తెల్లవారుజామున విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాదెళ్ల వెంకటరామయ్య మృతదేహాన్ని బుధవారం ఉదయం పెదప్రోలులోని ఆయన స్వగృహానికి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

పేకాటకు అడ్డాగా ముచ్చినపల్లి

అధికార పార్టీకి చెందిన వ్యక్తి కనుసన్నల్లోనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలోని ముచ్చినపల్లి గ్రామ పంచాయతీ పేకాటకు అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే పేకాట రాయుళ్ళు ముచ్చినపల్లిని కేంద్రంగా చేసుకొని తమ జూదక్రీడను పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ఈ పేకాట శిబిరానికి అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి నాయకత్వం వహిస్తూ అన్నీ తానై వ్యవహరించడం చూస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎంతలా వాడుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

పక్కరాష్ట్రం నుండి పేకాట రాయుళ్ళు రాక

ముచ్చినపల్లి గ్రామం తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు గ్రామం కావడంతో తెలంగాణాకు చెందిన జూదగాళ్ళు, వివిధ ప్రాంతాలకు చెందిన జూదరులు కార్లు, వాహనాల్లో వస్తున్నారు. ఆ వాహనాలను వేరే స్థలాల్లో పెట్టి ఈ గ్రామాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన నేత సహకారంతో గ్రామ నడిబొడ్డున ఈ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తూ చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మందూ, విందూ కూడా

జనావాసాల మధ్య నిర్వహిస్తున్న ఈ పేకాట శిబిరంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, అధికార యంత్రాంగానికి ఇవ్వాలనే పేరుతో ఒక్కొక్క వ్యక్తి నుండి రూ.3 వేల నుంచి ఐదు వేలు నిర్వాహకులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. జూదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మద్యం, ఆహారం కూడా సరఫరా చేయడం జరుగుతుందని స్థానికులు చెప్పుకుంటున్నారు. మద్యం సేవించి జూదం ఆడుతున్న పేకట రాయుళ్ళు మద్యం మత్తులో ఎవరిని ఏం చేస్తారోననే భయంకూడా ఉన్నట్లు స్థానికులు బెంబేలెత్తుతున్నారు. జనావాసాల మధ్య ఇలాంటి జూదక్రీడలు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పేకాట శిబిరాలు గుట్టు చప్పుడు కాకుండా మామిడి తోటల్లో గ్రామ శివారులలో ఉన్న ఖాళీ స్థలాల్లో పేకాట శిబిరాలు నిర్వహించేవారు కానీ సదరు గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏకంగా తన గ్రామంలోని పేకాట శిబిరం నిర్వహించడంతో గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది.. గ్రామాలలో ఇటువంటి సంస్కృతి మునుపెన్నడూ లేదని గ్రామస్తులు గుసగుసలాడుకుంటున్నారు. మండలంలో పలుచోట్ల పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ... అధికారులు మాత్రం నామమాత్రపు దాడులతో చేతులు దులుపుకుంటున్నారు.

పట్టించుకోని పోలీసు యంత్రాంగం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే ముచ్చినపల్లి గ్రామంలో పేకాట శిబిరం కొనసాగుతుందని స్థానిక పోలీసు యంత్రాంగానికి సమాచారం తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదేమంటే అక్కడ పేకాట శిబిరం నిర్వహించేది అధికారపార్టీకి చెందిన వారనీ, చూసి చూడనట్లు ఉంటే ముడుపులతో పాటు, అధికార పార్టీ అండ కూడా ఉంటుందనే ఆలోచనతో స్థానిక పోలీసులు ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. కనుక ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ముచ్చనపల్లి గ్రామంలో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పేకాట ఆడేందుకు వచ్చిన వేరేచోట పార్కింగ్ చేసిన వాహనాలు

నిర్వాహకులను హెచ్చరించాం : ఎస్ ఐ గోవింద్

ముచ్చినపల్లి గ్రామం నడిబొడ్డున జరుగుతున్న పేకాట గురించి ఎస్‌ఐ గోవింద్‌ను వివరణ కోరగా గతంలో పేకాట నిర్వాహకులను హెచ్చరించామన్నారు. అప్పటి నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. ఎక్కడైనా పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.



రోడ్ల మరమ్మతులు

ప్రజాశక్తి - కంచికచర్ల : గొట్టుముక్కల గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్లకు పడిన గుంతలను టిప్పర్ల ద్వారా డస్ట్ తోలి వాటిని డోజర్, రోలర్, ద్వారా గుంతలను చదును చేసి పూడ్చి వేశారు. వర్షాకాలం కావడంతో కొన్ని రోజుల నుంచి గుంతలలో నీరు నిలలి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాలు ప్రయాణించే సమయంలో పక్కనే నడుస్తున్న సమయంలో పాదచారులపై నీరు పడుతుంది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, స్పందించి మంగళవారం గ్రామంలో ఉన్న రోడ్డులను అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వనిత, వార్డ్ మెంబర్లు, గోగినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎకు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

హాయర్ బస్సులు తరలించొద్దని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

హాయర్ బస్సుల బదిలీని నిలుపుదల చేయాలని కోరుతూ ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్‌కు ఆర్‌టిసి డిపో యూనియన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఎంఎల్‌ఎ నివాసంలో సభ్యులు కలిశారు. అద్దె బస్సుల యజమానుల సౌకర్యార్థం జగ్గయ్యపేట డిపోలో నిర్వహించుచున్న హాయర్ బస్సుల్లో 10 బస్సులు విజయవాడ డిపోకు బదిలీ చేస్తున్నందున జగ్గయ్యపేట డిపోకు ఆదాయ వనరులు తగ్గే అవకాశం ఉందన్నారు. జగ్గయ్యపేట - శ్రీశైలం నైట్ సర్వీస్ పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సౌమ్యకు విశ్రాంత ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి - నందిగామ :

సంపద సృష్టించడం ఎన్డీయే కూటమికి తెలుసని, రానున్న కాలంలోనూ సంపద సృష్టించి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ పట్టణం నీరుకొండ నరసింహారావు సమావేశ మందిరంలో జరిగిన ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, నందిగామ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సౌమ్యకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెచ్చా ఉమామహేశ్వరరావు, కార్యదర్శి కె.వి.యస్.ప్రసాదరావు, ప్రముఖ హోమియో వైద్యులు కాపా భాను ప్రసాద్ పాల్గొన్నారు.

మృతులు, బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

మండలంలోని బూదవాడ గ్రామంలో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం సరైన సాంకేతిక పద్ధతులు పాటించకపోవడం వల్లే 7న ప్రమాదం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్ అన్నారు. మంగళవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏవో రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి, క్షతగాత్రులకు రూ.50 లక్షల చెల్లించాలని కోరారు.

9 రకాల నీటి పరీక్షలు చేయాల్సిందే

ప్రజాశక్తి - గంపలగూడెం: ఆర్వో ప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాలతో సరఫరా చేయాలని గంపలగూడెం టౌన్ పంచాయతీ ఇఒ జి.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం స్థానిక సచివాలయంలో టౌన్ పరిధిలో ఉన్న ఆర్వో ప్లాంట్ యజమానులతో సమావేశమయ్యారు. ప్రతి 15 రోజులకు ఒకసారి 9 రకాల పరీక్షలు నిర్వహించాలని పరీక్షల్లో ఎటువంటి సమస్యలు వచ్చినా నిలిపివేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సమస్యలు తలెత్తుతాయని వివరించారు. పడుతున్న వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, అందుకు మీరు కూడా సహకరించాలన్నారు. తమ కార్యాలయానికి చెందిన



ప్లాంట్ల యజమానులతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.నాగేశ్వరరావు ప్రతి 15 రోజులకు ఒకసారి మీ ప్లాంట్లలో సరఫరా అవుతున్న నీటిని పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో మెప్మాలో ఆర్పీలుగా పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను కలిశారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు వారికి చేకూరేలా ప్రభుత్వానికి తెలియజేయాలని వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే తాతయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో మంగళవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వరుణ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, నీటి పొదుపు, పరిశుభ్రమైన వాతావరణం వంటి ప్రధాన అంశాలపై పట్టణవాసులకు అవగాహన కలిగించేలా ఈ ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ-1 సూర్య భగవాన్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు విచ్చేసి పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, నీటి పొదుపు, మొక్కల



పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ టి.వినోద్, జోనల్ డీన్ వి.కృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని చౌటపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ యరమల రాజేశ్వరి ఆధ్వర్యంలో డ్రైనేజీల్లో పూడిక తొలగించి మురుగునీరు పారుదలకు ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, డ్రైనేజీలలో చెత్తాచెదారం తొలగించి, వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను భుజించాలని, కాచి చల్లార్చి వడగట్టిన నీరు తాగాలని, భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, తలనొప్పి, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే ఎఎన్‌ఎం ద్వారా డాక్టర్లను సంప్రదించాలని ప్రజలకు సర్పంచ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, ఎఎన్‌ఎం రామకృష్ణమ్మ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి - తిరువూరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత పాటించాలని కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి ఆర్.మధుసూదన్‌రావు సూచించారు. తిరువూరు మండలంలోని ముష్టికుంట్ల, కాకర్ల, ఎరుకపాడు, చౌటపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులను కేంద్ర బృందం మంగళవారం తనిఖీ చేసింది. కాకర్లలో మైనర్ ఇరిగేషన్ ట్యాంక్, లక్ష్మీపురంలో అమత సరోవర్ ట్యాంకును, ముష్టికుంట్లలో ఫారం ఫ్యాండ్స్, కమ్యూనిటీ సోక్ పిట్, చౌటపల్లిలో మినీ అమత్ సరోవర్, ట్యాంక్, ఎరుకోపాడులో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను అయన పరిశీలించారు. గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పథకం పనులు ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉండాలని, పనుల్లో పారదర్శకత, నాణ్యత ఉండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో



మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సునీత, ఏపీడి పార్థసారథి, తిరువూరు ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మున్ని, టెక్నికల్ ఆఫీసర్లు పీ రేష్మ, జెడ్పిటిసి సభ్యుడు రామచంద్రారెడ్డి పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

19న తోటమూలలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి - గంపలగూడెం: ఈ నెల 19న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపిడిఒ పివిఎస్ నాగేశ్వరరావు తెలిపారు. తిరువూరు శాసనసభ్యులు శ్రీనివాసరావు ఈ దర్బార్లో ప్రజా సమస్యలను స్వీకరిస్తారని చెప్పారు. స్థానిక మండల పరిషత్ వద్ద జరగాల్సిన ఈ కార్యక్రమం వర్షాల కారణంగా తోటమూలలో ఉన్న ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సంబంధిత పరిస్థితులను మంగళవారం పరిశీలించారు. మండల ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, పెద్ద కొమెర నాయకులు వేముల బాలయ్య ఉన్నారు.

కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డులివ్వాలి



కంకిపాడు, ఉయ్యూరుల్లో సంతకాల సేకరణ



ప్రజాశక్తి-కంకిపాడు: భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలురైతులకు కార్డులివ్వాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. కౌలు గుర్తింపు కార్డుకు యజమాని సంతకం నిబంధన తొలగించాలని కోరుతూ పెనమలూరు మండలం వణుకూరు గ్రామంలో కౌలు రైతులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి, సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు అసలే నష్టాల్లో ఉంటే, గత ప్రభుత్వం కౌలు కార్డుకు భూ యజమాని సంతకం నిబంధన తప్పనిసరి చేయడం వల్ల కౌలు కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. భూమిని కౌలుకు ఇచ్చిన భూ యజమానులే రైతు భరోసా, బ్యాంకు రుణాలు పొందుతున్నారని అన్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం మీద కౌలు రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, భూ యజమాని సంతకం నిబంధన తొలగించి వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు సజావుగా కార్డులు పంపిణీ చేసి, వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం పెనమలూరు మండల అధ్యక్షుడు ఎ.సభాపతి, జె.వెంకటేశ్వరావు, పరుశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతుల సంఘం నాయకులు ఆకావరపు తిరుపతయ్య అన్నారు. మంగళవారం బోళ్లపాడు గ్రామంలో కౌలు రైతులకి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ కౌలు రైతులు అధిక వడ్డీలు తెచ్చి పంట సాగులకు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కౌలు రైతుల పండిస్తున్న పంటలకు ప్రభుత్వాలు కనీస మద్దతు ధరలు ఇవ్వకపోవడంతో ప్రతి ఏడాది కౌలుదారుడు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడని చెప్పారు. ప్రభుత్వాలు స్పందించి భూ యజమానితో సంతకం లేకుండా కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకుల ద్వారా రుణాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు వంక పూర్ణచంద్రరావు, సిఐటియు నాయకులు బి రాజేష్, కౌలు రైతులు అంజయ్య, జి శ్రీరాములు, ఎన్ కుమార్, శ్రీను, మహేష్, ఏసుబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థి అంకితకు అభినందనలు



ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక నారాయణ నగర్‌లోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి రాగోలు అంకిత నూజివీడులోనే ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక గురుకుల పాఠశాల ఆవరణలో మంగళవారం విద్యార్థికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణకుమారి మాట్లాడుతూ అంకిత మంచి చురుకైన విద్యార్థిని అని, క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందన్నారు. అంకిత భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తొలుత ప్రిన్సిపల్ అరుణకుమారి, వైస్ ప్రిన్సిపాల్ రాణి, ఉపాధ్యాయ సిబ్బంది అంకితను ఘనంగా సత్కరించారు.

విద్యార్థుల ర్యాలీ



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ స్థానిక సంత రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిరోదించాలి, ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ -పాఠశాల బాలబాలికలు ప్లకార్డులతో సంత బజారులో నిరసన తెలియజేసారు, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు 15 ఫ్యాన్లను మంగళవారం బహూకరించారు. మచిలీపట్నం నగర పరిధిలోని పాండురంగ మున్సిపల్ పాఠశాల ను మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సందర్శించిన విద్యార్థులు పాఠశాల తరగతి గదుల్లో ఫ్యాన్ లు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దష్టికి తీసుకురావడంతో స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 ఫ్యాన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబాప్రసాదు, మాజీ వైస్ చైర్మన్ పి.కాశీ విశ్వనాథ్, పార్టీ నగర అధ్యక్షులు ఇలియాస్ షాషా, 9వ వార్డు ఇన్చార్జి వంక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పామాయిల్ సాగుపై జిల్లాలోని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బిందు సేద్యం, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన సూక్ష్మ(బిందు) సేద్య పథకం, పామాయిల్ సాగుపై అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లో పామాయిల్ అత్యధికంగా సాగవుతుందని, గత సంవత్సరం నుండి అవనిగడ్డ, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో సైతం పామాయిల్ సాగుతున్నట్లుగా గుర్తించామని అధికారులు వివరించారు. పామాయిల్ సాగు చేపట్టే రైతులకు హెక్టారుకు 143 మొక్కలను నాలుగు సంవత్సరాల పాటు ఉచితంగా అందిస్తామని, పంట అయిదవ సంవత్సరం నుంచి చేతికి వస్తుందని, ఆ లోపుగా నాలుగు సంవత్సరాల వరకు ఎరువుల సబ్సిడీ నిమిత్తం సంవత్సరానికి హెక్టారుకు రూ.5,200లను రైతులకు అందించడం జరుగుతుందని ఉద్యానవన శాఖ అధికారి జే జ్యోతి కలెక్టర్కు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామాయిల్ సాగు చేసే రైతులు నాలుగు సంవత్సరాలు పాటు ఓపికగా సాగును నిర్వహించగలిగితే ఐదవ సంవత్సరం నుంచి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ నేపథ్యంలో పామాయిల్ పంటను సేకరించే గన్నవరం, అవనిగడ్డ ప్రాంతాలలోని పతంజలి, వేహన్ కంపెనీ ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామని, దశలవారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తావని అన్నారు. బిందు సేద్యం పరికరాలు కావలసిన రైతులు, రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే అందిస్తామని ఏపీఎంఐపి (మైక్రో ఇరిగేషన్) పీడీ విజయలక్ష్మి కలెక్టర్‌కు తెలిపారు.



చెత్త డంపింగ్‌తో ఇబ్బందులు

ప్రజాశక్తి-మొవ్వ

కూచిపూడి నుండి మొవ్వ వెళ్లే ప్రధాన రహదారిలో హోలీ స్పిరిట్ స్కూల్ దగ్గర చెత్త మరియు వ్యర్థ పదార్థాలు డంపింగ్ చేయడం వల్ల స్కూలు విద్యార్థులు అక్కడ వచ్చే వాసనతో ఇబ్బంది పడుతున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఒకవైపు రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతుంటే ఒక పక్క వీరు వేసే వ్యర్థ పదార్థాలతో రోడ్డు ఎక్కడ ఉన్నదో కూడా తెలియడం లేదు. డెంగీ, విష జ్వరాలు ఉండటం వల్ల పిల్లల అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వ్యర్థ పదార్థాలు అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - నందిగామ

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించి అధికారంలోకి రావడంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మునగచర్ల గ్రామస్తులు తమ మొక్కులు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. శ్రీ సీతారామాంజనేయ భజన మరియు కోలాట సమాజం వారు పెద్ద ఎత్తున మహిళలు మేలతాళాలతో దేవస్థానంలో పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, గాజులు, పుష్పాలు, వస్త్రాలు, చలిమిడి, పండ్లతోపాటు ఇతర సుమంగళ ద్రవ్యాలు, పదార్థాలను తీసుకుని మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆషాఢమాసం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించేందుకు బయలుదేరారు. కూటమి ప్రభుత్వం విజయం సాధించి తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యంత్రి, నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య భారీ మెజారిటీ సాధించన సందర్భంగా వారు మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి పాల్గొన్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో సిఎస్ఆర్, ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిఎస్ఆర్, ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులు, ఏజెన్సీలతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ హాళ్లు, డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణం, మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు తదితర మౌలిక వసతుల కల్పన కోసం సి ఎస్ ఆర్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా చెక్ లిస్ట్ ప్రకారం పనుల్లో పురోగతి సాధించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే తన పరిధిలో నిధులు విడుదల చేసి చెల్లింపులు జరుపుతామన్నారు. ఎటువంటి ఆలస్యమూ చేయకుండా కావలసిన తలుపులు, వైర్లు, స్టీలు తదితర సామాగ్రి, పరికరాలను వెంటనే సమాంతరంగా సమకూర్చుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ అంశంపై సమీక్షిస్తామని, మొత్తం ఎన్ని పనులు మంజూరయ్యాయి, ఏ ఏ దశలో ఉన్నాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయి తదితర వివరాలతో కూడిన సమగ్ర సమాచార నివేదికను వచ్చే సమావేశానికి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధించి అధికారులకు సూచించారు .ఈ సమావేశంలో సిపిఓ గణేష్, పంచాయితీ రాజు ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ లు ఏవిఎస్ శ్రీనివాసు, శివప్రసాద్, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ కార్యదర్శి వసంతరావు, మేనేజర్ వి కోటారెడ్డి, ఏఎం కెవి రమణ డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-మోపిదేవి: మండలంలోని కోసూరువారిపాలెం గ్రామానికి రోడ్లు నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తన నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మోపిదేవిలో వేంచేస ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి మంగళవారం వచ్చిన మోపిదేవిని కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన మోపిదేవి మండల గ్రామ సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. తమ గ్రామంలో రోడ్ల నిర్మాణానికి సహకరించవలసినదిగా మోపిదేవి వెంకటరమణను శివనాగమల్లేశ్వరరావు కోరగా, తన రాజ్యసభ నిధుల నుంచి రూ. ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. కోసూరువారిపాలెం గ్రామంతో పాటు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఉత్తరచిరువోలులంక, కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి గ్రామాలకు రోడ్ల నిమిత్తం త్వరలో నిధులు మంజూరు చేయనున్నట్లు మోపిదేవి వెంకటరమణ తెలిపారు.



ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : వెంకట్రావు

ప్రజాశక్తి-ఘంటసాల: జ్యూట్ బ్యాగుల తయారీలో ఉచిత శిక్షణను వినియోగించుకోవడం ద్వారా ఉపాధి పొందవచ్చు అని చల్లపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి వెంకట్రావు తెలిపారు. మంగళవారం చిట్టూర్పులో చల్లపల్లి యూనియన్ బ్యాంక్, భారత ప్రభుత్వ గ్రామీణ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నం కు చెందిన డాక్టర్ పట్టాభి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా 35 మంది మహిళలకు 13 రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. మంగళవారం శిక్షణ ముగింపు సందర్భంగా మహిళలు తయారుచేసిన నారసంచులను ప్రదర్శించారు. డాక్టర్ పట్టాభి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎం గోపీనాథ్ మాట్లాడుతూ శిక్షణ పొందిన డ్వాక్రా గ్రూపు సభ్యులకు స్వయం ఉపాధికి లఘు పరిశ్రమలు నిర్వహించుకునే ల ప్రోత్సాహంగా బ్యాంకుల నుంచి రుణ సదుపాయం వస్తుందన్నారు. జూట్ బ్యాగుల తయారీ శిక్షణ ఇచ్చిన శ్రీకాకుళంకు చెందిన ఎస్ రమేష్ ను పూలదండలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు గుత్తికొండ వరప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి, బ్యాంకు అధికారి ఎన్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



రేపు నీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యాధరపురం హెడ్ వాటర్ వర్క్స్ నందు ఉన్న 5 ఎంజిడి (ఓల్డ్) క్లియర్ వాటర్ సంపును శుభ్రపరిచే నిమిత్తం ఈ నెల 18న గురువారం నీటి సరఫరా నిలిపివేయబడునని సర్కిల్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 5 యంజిడి (ఓల్డ్) ప్లాంటును నిలుపుదల చేయవలసి ఉన్నందున సాయంత్రం నీటి సరఫరా నిలుపుదల చేయబడుతుందని తెలిపారు. నిలుపుదల చేయు ప్రాంతాలు. వన్‌టౌన్ శ్రీనివాసమహల్, ఫిష్ మార్కెట్, గాంధీ భావి-1, 2, అంబేద్కర్ కాలనీ, ఓఆర్ఆర్ఎస్, గాంధీజీ హైస్కూల్, డైరెక్ట్ వాటర్ సప్లై ప్రాంంతాలైన రథం సెంటర్, పూలబావి, శివాలయం, కొట్టేటి కోటయ్య, నైజాం గేట్ ప్రాంతాలని తెలిపారు. ఆ ప్రాంతాల పరిధిలోని ప్రజలు తగు ముందస్తు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

నేటి నుండి బి 2బి సమావేశాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) అధ్వర్యంలో బి 2బి సమావేశాలు ఈ నెల 17, 18, 19 తేదీల్లో నగరంలోని నోవాటెల్ వరుణ్‌లో జరుగుతాయని సంస్థ చైర్మన్ రవి కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మద్దతుతో నిర్వహించబడుతున్నాయని అన్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, కానీ ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అన్నారు.

పీర్ల పంజా ముజావర్ల అన్నదానం

ప్రజాశక్తి - నందిగామ : నమ్ముకున్న ధర్మం కోసం, సత్యం కోసం మహమ్మద్ ప్రవక్త మనవలు అయిన ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులతో సహా 72 మంది చేసిన ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ చేసుకునేది మొహర్రం అని సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబాతెలిపారు. సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా. మొహరం సందర్భంగా పట్టణంలోని చిన్న మసీదు వద్ద పీర్ల పంజా ముజావర్లు ఏర్పాటు చేసిన అన్నదానం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి ప్రారంభించారు. ముజావర్లు ఎంఎల్ఎ కలిసి అల్తాఫ్ బాబాను సన్మానించారు.

స్కిల్ డే పై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ స్కిల్ డే సందర్భంగా కళాశాలలోని ఎన్.సి.సి విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ యస్ నాగాంజ నేయులు ప్రొఫెసర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అధ్యాపకులు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మార్కెట్, సరైన నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం, ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కొరకు వివిధ రకాల కోర్సులను నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎన్‌సిసి కోఆర్డినేటర్ ఆర్.పవిత్ర, ఎన్‌సిసి విభాగపు ఇన్‌ఛార్జిలు ఎన్‌సిసి విద్యార్థినిలు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది గోటిక శివకృష్ణరెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహరావు, శ్యామల నరసింహ రెడ్డి, పి.సత్య శ్రీనివాసరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

డిజిటల్ సేవలు వేగవంతం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంఎస్ఎంఇల డిజిటల్ ప్రస్థానాన్ని వేగవంతం చేసేందుకు టెలికం దిగ్గజం వీలో భాగమైన వీ బిజినెస్ పలు సర్వీస్‌లు అందిస్తుందని సంస్థ ప్రతినిధి కె.కుమార్ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో వివరాలను తెలిపారు. దేశీయంగా దిగ్గజ డిజిటల్ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైన పేయూ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వినూత్నమైన పేమెంట్ సొల్యూషన్స్, అనువైన ఆఫర్స్ ఇంజిన్, బై-నౌ-పే-లేటర్ ఆప్షన్లు, వాట్సాప్ నిరాటంకంగా అనుసంధానం మొదలైనవన్నీ కూడా భారత ఎంఎస్ఎంఈల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయన్నారు.

కేన్సర్‌పై అప్రమత్తత అవసరం

శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ జి.కృష్ణారెడ్డి



విజయవాడ : కేన్సర్ పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తతో ఉండాలని కేన్సర్ శస్త్రచికిత్సా నిపుణులు, మణిపాల్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జి.కృష్ణారెడ్డి అన్నారు. కేన్సర్‌ను సంపూర్ణంగా నిరోధించే మందులు రాలేదదని,కొన్ని నియమాలు పాటించడం ద్వారా కేన్సర్‌కు దూరంగా ఉండొచ్చని ఆయన తెలిపారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బాలోత్సవభవన్లో జరిగిన క్యాన్సర్ అవగాహనా సదస్సుకు డాక్టర్ జి.కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సుకు సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న అధ్యక్షత వహించారు. కేన్సర్ జబ్బు వచ్చిన తరువాత గుర్తించడం కంటే కేన్సర్ బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని తెలిపారు. ధూమపానం, మత్తుపదార్థాలు, ఊబకాయం, మన జీవనవిధానం వల్ల వచ్చే కేన్సరే అధికశాతం ఉందని అన్నారు. దీని నివారణ కోసం వ్యాయామం, యోగా, ఆహారపు అలవాట్లలో మార్పులు, తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు రొమ్ము క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. పొగ తాగే వారినుండి మహిళలకు, పిల్లలకు 16 రకాల కేన్సర్లు సోకే ప్రమాదం ఉందన్నారు. ఎం.బి.వి.కె మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి మాట్లాడుతూ క్యాన్సర్ నిరోధానికి కల్తీ ఆహార పదార్థాలు, పురుగుమందులు, ప్లాస్టిక్కు నిరోధించాలి. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. సభలో భారత మహిళా మండలి సభ్యురాలు ఉషారాజా, ఎం.బి.వి.కె బాధ్యులు పిన్నమనేని విజయ, సుహృప్తి అధ్యక్షురాలు భారతీదేవి, రోటరీ ఇన్నర్వల్ ప్రెసిడెంట్ కళ్యాణి, కవిత ఫోరంఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం బాధ్యులు అరసవిల్లి సంధ్య పాల్గొన్నారు.

తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని వినతి



ఎంఎల్ఎకు వినతిపత్రం ఇస్తున్న కమల,తదితరులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో పనిచేస్తున్న విఒఎలను తొలగించారని..వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వెలుగు ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.కమల,అధ్యక్షురాలు షేక్.చాంద్ బేగం డిమాండ్ చేశారు. మంగళవారం నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీతం పెరుగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందని ఆశిస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కూడా అవ్వకుండానే, చిరు ఉద్యోగులపైన వేధింపులు, కక్ష సాధింపులు చేసి తొలగించడం అన్యాయమని అన్నారు. విఒఎలు గ్రామాల్లో ఉంటూ పొదుపు సంఘాలను సమర్థవంతంగా నడపడంలో కీలకంగా వ్యవహరిస్తూ, 15 సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వాలు మధ్య వారధులు పని చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో,ప్రభుత్వ కార్యక్రమాలు జయప్రదం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. అటువంటి చిరు ఉద్యోగులను గ్రామ సంఘాల ఆమోదం లేకుండా, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, అక్రమంగా తొలగించడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే సిఐటియు ఆధ్వర్యంలో అందోళన చేస్తామని హెచ్చరించారు. విఒఎల మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతో తొలగింపులు ఆపాలని కోరారు. పాతవారినే విఒఎలుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ విఒఎలను తొలగించమని, పాతవారినే కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పేక మేడలు చిత్ర యూనిట్ సందడి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో పేక మేడలు చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈనెల 19న తమ చిత్రం విడుదల కానుందని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక విజయవంతం చేయాలని హీరో వినోద్ కిషన్ కోరారు. పేక మేడలు చిత్రం ప్రమోషన్‌లో భాగంగా బందర్ రోడ్‌లోని మురళి ఫార్చ్యూన్ హోటల్‌లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ నా పేరు శివ చిత్రంలో తాను నటించిన నెగిటివ్ రోల్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. పలు తెలుగు తమిళ చిత్రాలలో నెగిటివ్ రోల్స్ చేసి ప్రేక్షకులకు మరింతగా దగ్గరయ్యారని ఆయన చెప్పారు. తెలుగులో మొట్టమొదటిసారిగా పేక మేడలు చిత్రంలో హీరోగా నటిస్తున్నానని, ఈ చిత్రంలో నా క్యారెక్టర్ ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకుంటుందని వివరించారు. భార్యాభర్తల మధ్య జరిగే సన్నివేశాలను దర్శకుడు చాలా చక్కగా తీశారన్నారు. అనంతరం హీరోయిన్ అనూష కృష్ణ మాట్లాడుతూ తాను తమిళ్లో పలు చిత్రాల్లో హీరోయిన్గా నటించానని పేక మేడలు చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్నట్లు చెప్పారు. వరలక్ష్మి క్యారెక్టర్ ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తదనంతరం నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ తాను కృష్ణాజిల్లా బందర్‌లో జన్మించానని విజయవాడలో చదువుకొని సినిమా రంగంపై ఉన్న అభిమానంతో తొలుత నటుడిగా మారి ఆ తర్వాత నిర్మాతగా పలు చిత్రాలను చేశానని అన్నారు. నెగిటివ్ రోల్స్‌కే పరిమితమైన వినోద్ కిషన్‌ను పూర్తిస్థాయి హీరోగా ఈ చిత్రంలో ప్రేక్షకులకు చూపించనున్నామని ఆయన నటన చిత్రానికే హైలెట్‌గా ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించేందుకుగానూ టికెట్ ధరను వంద రూపాయలకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. టికెట్ ధర తగ్గింపు వలన ప్రతి ఒక్క ప్రేక్షకుడు సినిమాను వీక్షించే అవకాశం ఉందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 19వ తేదీన ఈ చిత్రం విడుదల కాదని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో డీవీఆర్ కాలనీలో వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ సీయోను ప్రార్థనా మందిరం 15వ వార్షికోత్సవ ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 15 ఏళ్లుగా విజయవంతంగా వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ సీయోను మందిరాన్ని నడుపుతున్న వారికి అభినందనలు తెలిపారు. వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ చైర్మన్, జీడీఎంఎం ఇంజనీరింగ్ కళాశాల అధినేత ప్రసాదరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్తమానికులు పాస్టర్ రాజు పాస్టర్ గురువిందపల్లి సురేష్ శాంతి శ్రీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

21న కృష్ణా జిల్లా చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 21న గుడివాడలోని త్రివేణి స్కూల్‌లో కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అండర్ 11 బాల బాలికల చెస్ సెలక్షన్ టోర్నమెంట్ జరుగుతుందని స్కూల్ డైరెక్టర్ ఎన్.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన బాలురు ఇద్దరిని, బాలికల్లో ఇద్దరిని కృష్ణా జిల్లా తరఫున ఈ నెల 27,28 తారీకుల్లో భీమవరంలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ బాలబాలికల చెస్ టోర్నమెంట్‌కు ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఆడేవారు శనివారం సాయంత్రం ఆరు గంటలలోపు తమ పేర్లను ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9700775220/ 7842100510 సంప్రదించాలని సూచించారు.



ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం తిరువూరు మండలం రోలుపడి గ్రామానికి చెందిన బండి సతీష్ (40) తన సొంత ట్రాక్టర్‌తో కంకరను కిరాయికి తరలిస్తున్నాడు. ఈక్రమంలోనే మంగళవారం సాయంత్రం వినగడప గ్రామ రెవెన్యూ పరిధిలో గల శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ నుండి కంకర లోడుతో గంపలగూడెం వైపు వస్తున్నాడు. తిరుగు ప్రయాణంలో అనుములంక వెళ్ళు రహదారి వద్ద ఎదురుగా వస్తున్న వాహనాల దృష్ట్యా హఠాత్తుగా బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. స్థానికులు వెంటనే రక్షణ చర్యలు చేపట్టగా అప్పటికే సతీష్ మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర జల శక్తి అభియాన్ కమిటీ పర్యటన

ప్రజాశక్తి - విస్సన్నపేట : కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ పర్యటనలో భాగంగా మంగళవారం విస్సన్నపేటలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, చెక్‌డామ్, తాతకుంట్ల గ్రామంలో మినీ పెర్కులాషన్ ట్యాంక్ పనులు, జలజీవన్‌మిషన్ కింద నరసాపురం గ్రామం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జలశక్తి అభియాన్ కేంద్ర బృందం, ఆర్.మాధవరావు డైరెక్టర్ టెలి కమ్యూనికేషన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ జల శక్తి అభియాన్ ఎంఎస్ రేష్మ పిల్లయ్ టెక్నికల్ ఆఫీసర్ జల శక్తి అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా జె.సునీత, జల జీవన్ మిషన్ ఎస్ఇ-ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీ వెంకట రమణ, తాతకుంట్ల గ్రామ సర్పంచ్ పొద్దుటూరి వెంకటేశ్వరరావు, నరసాపురం గ్రామ సర్పంచ్ ఎం.నాగమణి, ఎంపిడిఒ ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



పెర్కులేషన్ పనులు పరిశీలిస్తున్న బృందం